క్లుప్తంగా

ఉపాధి హామీ పనుల పరిశీలన



గంపలగూడెం: ఉపాధి హామి పథకంలో పని చేసే కూలీలు ప్రభుత్వం నిర్ణయించిన రోజువారి తగిన వేతనం పొందేలా పనిచేయాలని ఎంపీడీఓ వై.పిచ్చిరెడ్డి తెలిపారు. ఆయన మంగళవారం గంపలగూడెంలో ఉపాధి హామి పనులను తనిఖీ చేశారు. మస్టర్లో నమోదైన కూలీలతోనే పనిచేయించాలని, పని ప్రదేశంలో హాజరు తప్పక నమోదుచేయాలని మేట్లను, క్షేత్ర సహాయకులను ఆదేశించారు. కూలీలకు తగిన వేతనం పడేలా పనిచూపించాలన్నారు. కూలీలకు ఏమైన సమస్యలను ఉన్నాయా అని అడిగి తెలుసుకున్నారు. మండలంలో 3,952 మంది జాబ్‌కార్డు కలిగిన కూలీలకు ఉపాధి చూపినట్లు ఆయన వివరించారు.

ఏపీ జెన్‌కో ఎండీ శ్రీధర్‌కు వీడ్కోలు



ఇబ్రహీంపట్నం: ఏపీ జెన్‌కో సంస్థ మేనేజింగ్ డైరెక్టర్‌గా నాలుగేళ్ల బాధ్యతలు నిర్వహించి పొల్యూషన్ బోర్డు కార్యదర్శిగా బదిలీపై వెళ్తున్న బి.శ్రీధర్‌ను ఆంధ్రప్రదేశ్ పవర్ ఎంప్లాయీస్ యూనియన్-129 నాయకులు మంగళవారం సత్కరించి వీడ్కోలు పలికారు. ఉద్యోగ నిర్వాహణలో చేపట్టిన వివిధ పదవులకు వన్నెతెచ్చారని యూనియన్ నాయకులు ఎం.మోహనరావు అన్నారు. కరోనా సమయంలో మరణించిన ఉద్యోగుల కుటుంబాలకు వెంటనే ఉద్యోగం కల్పించి రావల్సిన బెనిఫిట్స్ అందించారన్నారు. రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వి.సుబ్బారెడ్డి, అధ్యక్షుడు వెంకటేశ్వరరావు, నాయకులు పాల్గొన్నారు.

నాడు-నేడు పనులపై డీవైఈవో సమీక్ష



ఇబ్రహీంపట్నం: నందిగామ డివిజన్ పరిధిలో జరుగుతున్న మనబడి నాడు-నేడు పనులపై నందిగామ డివిజన్ ఉప విద్యాశాఖ అధికారి వెంకటప్పయ్య ఎంపీపీ కార్యాలయంలో మంగళవారం సమీక్ష నిర్వహించారు. పాఠశాలల్లో పనులు పారదర్శకంగా నిర్వహించాలన్నారు. జగనన్న విద్యా కానుక వస్తువులు పూర్తి స్థాయిలో పంపిణీ చేయాలన్నారు. ట్యాబ్‌ల వినియోగంపై ప్రతిరోజు పర్యవేక్షించాలని, కాంప్లెక్స్ స్థాయిలో ప్రైమరీ పాఠశాలలు ప్రతిరోజు తనిఖీచేసి బలోపేతం చేయాలన్నారు. నూతనంగా బాధ్యతలు చేపట్టిన డీవైఈవోను సత్కరించారు. ఎంఈవో సీహెచ్ పుష్పలత, డివిజన్ పరిధిలోని 9 మండలాల పాఠశాల హెచ్‌ఎంలు, సీఆర్పీలు పాల్గొన్నారు.

డ్వాక్రా మహిళలకు గొర్రెల పంపిణీ



తిరువూరు: డ్వాక్రా గ్రూపుల్లో మహిళలకు స్వయం ఉపాధి పథకాల అమలులో భాగంగా మండలంలో గొర్రెపిల్లలను మంగళవారం పంపిణీ చేశారు. మల్లేల, ఆంజనేయపురం, మునుకుళ్ళ, కోకిలంపాడు గ్రామాల్లో తొలివిడతగా ఆరు యూనిట్లను మంజూరు చేసినట్లు వెలుగు ఏపీఎం గురవయ్య తెలిపారు. ఆరు గొర్రె పిల్లలున్న ఒక్కొక్క యూనిట్ విలువ రూ.50 వేలు కాగా దాణా 50 కిలోలు, మందులను కూడా లబ్ధిదారులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ నాయకులు ఏసురత్నం, కోటేశ్వరరావు, వెలుగు సిబ్బంది పాల్గొన్నారు.

జి.కొండూరు: మహిళా సాధికారతే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తుందని ఎంపీపీ వేములకొండ లక్ష్మీ తిరుపతమ్మ అన్నారు. గొర్రెపొటేళ్ల పిల్లల యూనిట్లను మండల సచివాలయాల కన్వీనర్ కాజా బ్రహ్మయ్య, వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ నెల్లూరు లీలాశ్రీనివాసరావుతో కలిసి ఎంపీపీ మంగళవారం పంపిణీ చేశారు. మండల పరిధిలో 12 మంది లబ్ధిదారులకు పొట్టేళ్లను పంపిణీ చేసినట్లు ఏపీఎం యెహోషువా తెలిపారు. కార్యక్రమంలో అధికారులు పాల్గొన్నారు.

చెరువులో పడిన వ్యక్తిని కాపాడిన ఫైర్ సిబ్బంది

మైలవరం: మండలంలోని వెల్వడం గ్రామానికి చెందిన ప్రత్తిపాటి రాంపండు బహిర్భూమికి వెళ్లి స్థానిక చెరువులో ప్రమాదవశాత్తు పడిపోయాడు. చెరువులో నీరు నిండుగా ఉంది. సమాచారం అందుకున్న ఎస్‌ఐ రాంబాబు ఫైర్ ఆఫీసర్‌కు సమాచారం ఇచ్చారు. వెంటనే స్పందించిన ఫైర్ ఆఫీసర్ పీ. సుబ్రహ్మణ్యేశ్వరరావు తన సిబ్బందితో సంఘటనా స్థలానికి చేరుకున్నారు. ఫైర్ సిబ్బంది చెరువులోకి దిగి బాధితును కాపాడి ఒడ్డుకు చేర్చి రక్షించారు.

అసమానతలపై అక్షరాయుధం సంధించిన పూలే



రెడ్డిగూడెం రోడ్డులో జ్యోతిరావు పూలే దంపతుల విగ్రహాలను ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే రక్షణనిధి



కొండపల్లిలో జ్యోతిరావు పూలే విగ్రహానికి నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాద్, నాయకులు



నూజివీడులో జ్యోతిరావు పూలే చిత్రపటానికి నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే మేకా వెంకట ప్రతాప్ అప్పారావు

- ఎమ్మెల్యేలు రక్షణనిధి, వసంత, మేకా
- వాడ వాడలా ఘనంగా పూలే జయంతి
- పూలే విగ్రహాలు, చిత్రపటాలకు నివాళులు

తిరువూరు: మహాత్మా జ్యోతిరావు పూలే జయంతిని తిరువూరు మండలంలో మంగళవారం జరిపారు. నియోజకవర్గ, నగర పంచాయతీ కార్యాలయాల్లో మున్సిపల్ ఛైర్‌పర్సన్ గత్తం కస్తూరిబాయి, వైస్ ఛైర్‌పర్సన్లు విజయలక్ష్మి, వెంకటేశ్వరి, కౌన్సిలర్లు పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. సామాజిక అసమానతల తొలగింపునకు, బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతికి పూలే చేసిన కృషిని ఛైర్‌పర్సన్ వివరించారు. వైఎస్సార్‌సీపీ పట్టణ అధ్యక్షుడు చలమాల సత్యనారాయణ, నడిం తిరువూరు పీఏసీఎస్ ఛైర్‌పర్సన్ గజ్జల సీతారామారావు, బీసీ సెల్ నాయకులు ఆర్ఆర్‌కే చారి, నెహ్రూజీ, మార్కెట్ కమిటీ డైరెక్టర్ నాగేశ్వరరావు పాల్గొన్నారు. తిరువూరు శాఖా గ్రంథాలయంలో విద్యార్థినులకు వ్యాసరచన పోటీలు నిర్వహించి విజేతలకు లైబ్రేరియన్ పద్మావతి బహుమతులు అందజేశారు. బీజేపీ నియోజకవర్గ కార్యాలయంలో నాయకులు వెంకటేశ్వరరెడ్డి, మాదవరావు తదితరులు పూలే చిత్రపటానికి నివాళులర్పించారు.

సమసమాజ స్థాపనకు పూలే కృషి

నూజివీడు: సమాజంలో కులవ్యవస్థ నిర్మూలనకు, సమ సమాజ స్థాపనకు, స్త్రీ, పురుషులకు సమాన హక్కులు కల్పించాలని కృషి చేసిన గొప్ప సంఘ సంస్కర్త జ్యోతీరావు పూలే అని ఎమ్మెల్యే మేకా వెంకట ప్రతాప్ అప్పారావు అన్నారు. మహాత్మా జ్యోతీరావు పూలే జయంతిని పట్టణంలోని ఎమ్మెల్యే కార్యాలయంలో మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పూలే చిత్రపటానికి నివాళులర్పించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ పూలే ఆశయాల సాధనకు ప్రతి ఒక్కరూ ముందుకు సాగాలన్నారు. పెరిక కార్పొరేషన్ డైరెక్టర్ అత్తి పార్వతి, మున్సిపల్ వైస్ ఛైర్మన్ పగడాల సత్యనారాయణ, మాజీ ఛైర్ పర్సన్ మద్దిరాల కోటమ్మ, మున్సిపల్ కో ఆప్షన్‌సభ్యులు లాం ప్రసాదరావు, వైఎస్సార్ సీపీ క్రిస్టియన్ మైనారిటీ విభాగం జిల్లా అధ్యక్షుడు పిళ్లా చరణ్, జెడ్పీటీసీ మాజీ సభ్యుడు బాణావతు రాజు, నూజివీడు సొసైటీ అధ్యక్షుడు బొబ్బిలి సాయిబాబు, నాయకులు బసవా వినయ్, పల్లే రవీంద్రరెడ్డి, ఆదపురెడ్డి నాగేశ్వరరావు, రూత్‌మేర్సీ, అత్తి మురళీ తదితరులు పాల్గొన్నారు.

నూజివీడు: బీజేపీ ఆధ్వర్యంలో పట్టణంలో జ్యోతీరావుపూలే జయంతిని నిర్వహించారు. దీనిలో భాగంగా పూలే చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. కార్యక్రమంలో బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి మల్లిపూడి రాజశేఖర్, కోశాధికారి మాటూరి రవికాంత్, ఓబీసీ విభాగం జిల్లా కార్యవర్గ సభ్యులు అంబటి మల్లేశ్వరరావు, పాల్గొన్నారు. స్థానిక ఎమ్మార్ అప్పారావు కాలేజీ ఆఫ్ పీజీ కోర్సెస్‌లో మంగళవారం జ్యోతీరావు పూలే జయంతిని నిర్వహించారు. దీనిలో భాగంగా పూలే చిత్రపటానికి ప్రిన్సిపాల్ పి.వెంకట రాము నివాళులర్పించారు.

పూలే పోరాటం స్ఫూర్తిదాయకం

కొండపల్లి(ఇబ్రహీంపట్నం): సామాజిక తత్వవేత్త, ఉద్యమకారుడు మహాత్మా జోతీరావ్ పూలే స్వేచ్ఛా, సమానత్వం కోసం చేసిన పోరాటం స్ఫూర్తిదాయకం అని ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాద్ అన్నారు. కొండపల్లిలో జ్యోతీరావ్‌పూలే జయంతి సందర్భంగా మంగళవారం ఆయన కాంస్య విగ్రహానికి పూలమాలలు వేసి నివాళ్లర్పించారు. మన ఉన్నతికి కృషి చేసిన మహానుభావులను గౌరవించడం మనందరి బాధ్యత అన్నారు. వారి పోరాటాల ఫలితంగా మనం నేడు స్వేచ్ఛా స్వాతంత్ర్యాలు అనుభవిస్తున్నామన్నారు. పూలే ఆశయాలకు అనుగుణంగా మన రాష్ట్రంలో సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అట్టడుగు ప్రజలకు సంక్షేమ పాలన అందిస్తున్నారన్నారు. కార్యక్రమంలో పలువురు పార్టీ నాయకులు, మున్సిపల్ కౌన్సిలర్‌లు పాల్గొన్నారు.

చాట్రాయి: మహాత్మ జ్యోతీరావు పూలే జయంతిని మండలంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా చిన్నంపేట ఎస్సీ ఏరియాలో కేవీపీఎస్ ఆధ్వర్యంలో పూలే చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కేవీపీఎస్ మండల కార్యదర్శి కొమ్ము ఆనందం, మోహనరావు, చంటి తదితరులు పాల్గొన్నారు. చనుబండ-1, 2 గ్రామ సచివాలయాల్లో పూలే చిత్రపటానికి నివాళులర్పించారు. సచివాలయ సిబ్బంది, వైఎస్సార్ సీపీ నాయకులు వనమా వాసు, పొగడపూల శివకుమార్, పోలవరం హైస్కూల్లో ఉపాధ్యాయులు నీలిమ, రత్తయ్య ఆధ్వర్యంలో పూలే జయంతిని నిర్వహించారు.

మైలవరం: మహాత్మా జ్యోతిరావు పూలే సమాజానికి, బడుగు, బలహీన వర్గాల అభివృద్ధికి చేసిన సేవలు చిరస్మరణీయమని వైఎస్సార్ సీపీ మండల పార్టీ అధ్యక్షుడు గన్నెపూడి వెంకట్రావు తెలిపారు. మైలవరం వైఎస్సార్ సీపీ కార్యాలయంలో పూలే జయంతి మంగళవారం జరిగింది. పూలే చిత్రపటానికి నాయకులు పూల మాలలు వేసి నివాళులర్పించారు. అణగారిన వర్గాల్లో అక్షర జ్ఞానం పెంపొందించిన మహోన్నత వ్యక్తి మహాత్మా పూలే అన్నారు. ఏఎంసీ ఛైర్మన్ అప్పిడి సత్యనారాయణరెడ్డి ప్రసంగించారు. ప్రజా ప్రతినిధులు, వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

రెడ్డిగూడెం: స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో పూలే జయంతి మంగళవారం నిర్వహించారు. పూలే చిత్ర పటానికి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు బలగాని తిరుపతిరావు, సర్పంచ్ మల్లాది రాణీ, వైస్ ఎంపీపీ చాట్ల రాబర్టు, మండల సచివాలయాల కన్వీనర్ ఉయ్యూరు భరత్ కుమార్ రెడ్డి, పల్లెపాం ఆంథోనీ, తహసీల్దార్ పాల్, ఎంపీడీఓ శంకరరావు, సీనియర్ అసిస్టెంట్ గంగాధర్, ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ కల్యాణీ, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

మహనీయులు పూలే దంపతులు

పూలే దంపతుల విగ్రహావిష్కరణ సభలో ఎమ్మెల్యే రక్షణనిధి

విస్సన్నపేట: విద్యతోనే అన్ని రంగాల్లో అభివృద్ధి సాధ్యమని ఆ రోజుల్లోనే ఎంతో ముందు చూపుతో విద్యాభివృద్ధి కృషి చేసిన మహనీయుడు మహాత్మా జ్యోతీరావు పూలే, సావిత్రీ బాయి పూలే అని ఎమ్మెల్యే కొక్కిలిగడ్డ రక్షణనిధి అన్నారు. మంగళవారం స్థానిక రెడ్డిగూడెం రోడ్డులో సచివాలయం పక్కన బహుజన దళిత ఐక్యవేదిక ఆధ్వర్యంలో నూతనంగా ఏర్పాటు చేసిన మహాత్మా జ్యోతీరావుపూలే, సావిత్రీ బాయి పూలే విగ్రాహాలను ఎమ్మెల్యే ఆవిష్కరించారు. జ్యోతిరావు పూలే జయంతి సందర్భంగా విగ్రహాలను ఆవిష్కరించటం మంచి పరిణామం న్నారు. స్త్రీవిద్యను ప్రోత్సహించి అట్టడుగు వర్గాల అణచివేతకు వ్యతిరేకంగా పోరాడిన మహనీయుడు పూలే అని ఎమ్మెల్యే అన్నారు. ఎంపీడీఓ ఎస్ వెంకటరమణ, జెడ్పీటీసీ సభ్యుడు భీమిరెడ్డి లోకేశ్వరరెడ్డి, ఎంపీపీ పిల్లి మెర్సీవనజాక్షి, సర్పంచ్ సాధుపాటి నాగమల్లేశ్వరి, కేడీసీసీబీ డైరెక్టర్ భూక్యా రాణి, వైఎస్సార్ సీపీ జిల్లా కమిటీ సభ్యుడు సిరసాని ప్రకాష్, పట్టణ అధ్యక్షుడు నెక్కళపు కుటుంబరావు, గృహసారథుల మండల కన్వీనర్ అనుమోలు శివబాజీ, ఐక్యవేదిక అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ముత్తంశెట్టి శ్రీనివాసరావు, కొండా రాజ్‌కుమార్, గొర్రె లాజరస్, పి.లక్ష్మయ్య, జేటీ రాజేంద్రప్రసాద్, కమిటీ సభ్యులు, వివిధ పార్టీల నాయకులు పాల్గొన్నారు.

జి.కొండూరు: అణగారిన వర్గాల ఆశాజ్యోతి మహాత్మా జ్యోతీరావు పూలే జయంతిని స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ వేములకొండ లక్ష్మీతిరుపతమ్మ ఆధ్వర్యంలో మంగళవారం ఘనంగా నిర్వహించారు. పూలే చిత్రపటానికి ఎంపీపీ, అధికారులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. గంగినేని గ్రామంలో సర్పంచ్ పిల్లి రామారావు ఆధ్వర్యంలో నిర్వహించిన పూలే జయంతి కార్యక్రమంలో జెడ్పీటీసీ సభ్యుడు మందా జక్రధర రావు, దుగ్గిరాలపాడు, తెల్లదేవరపాడు సర్పంచ్‌లు జడ రాంబాబు, ఉమ్మడి ప్రసాద్, ఎంపీటీసీ సభ్యుడు పిల్లి ప్రసాద్ నివాళులర్పించారు. కార్యక్రమంలో నాయకులు అధికారులు పాల్గొన్నారు.

ఎ.కొండూరు: మండలంలోని పోలిశెట్టిపాడు, కంభంపాడు గ్రామాల్లో మంగళవారం మహాత్మాజ్యోతిరావు పూలే జయంతి ఘనంగా నిర్వహించారు. కంభంపాడు జెడ్పీ స్కూల్లో ఆయన విగ్రహానికి, చిత్రపటాలకు పూల మాలలు వేసి నివాళులర్పించారు. వైఎస్సార్ సీపీ మండల యూత్ అధ్యక్షులు కాలసాని చెన్నారావు, పీఏసీఎస్ ఛైర్మన్ తుమ్మూరు వెంకటేశ్వరరెడ్డి, మాజీ సర్పంచ్ సతీష్, కె.వెంకయ్య, వైఎస్సార్ సీపీ గ్రామ అధ్యక్షుడు ఎం.లక్ష్మణ ప్రకాష్, రాజు పలువురు పాల్గొన్నారు.

ఇబ్రహీంపట్నం: బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి మహాత్మా జ్యోతీరావు పూలే అని ఏపీజెన్‌కో థర్మల్ డైరెక్టర్ చంద్రశేఖర్‌రాజు అన్నారు. విద్యుత్ బీసీ ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో పూలే జయంతి కార్యక్రమంలో ఎన్టీటీపీఎస్, జెన్‌కో శిక్షణా కేంద్రం చీఫ్ ఇంజినీర్‌లు అశోక్ కుమార్‌రెడ్డి, నాగభూషణంతో కలిసి పూలే విగ్రహానికి నివాళులర్పించారు. రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ముప్పసాని రామకృష్ణ, వివిధ యూనియన్‌ల నాయకులు పాల్గొన్నారు. స్థానిక వైఎస్సార్ సీపీ కార్యాలయంలో ఎంపీపీ పాలడుగు జోత్స్న, మండల కన్వీనర్ బొంతా సాంబశివరావు, నాయకులు పూలే చిత్ర పటానికి శ్రద్ధాంజలి ఘటించారు. కొండపల్లిలో డీసీసీ అధ్యక్షుడు బొర్రాకిరణ్ పుష్పాంజలి ఘటించారు. గాంధీ విగ్రహంవద్ద వైఎస్సార్ సీపీ నాయకులు కేక్ కట్‌చేశారు.

తోటమూల(గంపలగూడెం): జ్యోతిరావుపూలే జయం తిని మండలంలోని తోటమూలలో వైఎస్సార్ సీపీ, ప్రజా సంఘాలు, బీసీ సంఘాల ఆధ్వర్యంలో మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్ర పటానికి పూల మాలవేసి నివాళులర్పించారు. వైఎస్సార్‌సీపీ నాయకులు కోట దాసు, కోట కోటేశ్వరరావు, ఆడెపు శ్రీనివాసచారి, ప్రజా సంఘాల, బీసీ సంఘాల నాయకులు గద్దల ఆదాం, శంకరచారి, రంజిత్, ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత కే మోజెస్‌లు తదితరులు పాల్గొన్నారు.



తిరువూరు నియోజకవర్గ కార్యాలయంలో పూలే జయంతి కార్యక్రమంలో నాయకులు



మైలవరం వైఎస్సార్ సీపీ కార్యాలయంలో..



కంభంపాడు జెడ్పీ స్కూల్లో పూలే విగ్రహానికి పూల మాల వేస్తున్న చెన్నారావు



పూలే చిత్ర పటానికి నివాళులర్పిస్తున్న నాయకులు, అధికారులు



పూలే విగ్రహానికి నివాళులర్పిస్తున్న జెన్‌కో డైరెక్టర్ చంద్రశేఖర్‌రాజు, తదితరులు

సందడిగా సాగుతున్న 'జగనన్నే మా భవిష్యత్తు'



జి.కొండూరు కార్యక్రమంలో నాయకులు

వెల్వడం(మైలవరం): 'జగనన్నే మా భవిష్యత్తు' కార్యక్రమానికి విశేష స్పందన లభిస్తోందని జెడ్పీటీసీ సభ్యుడు ఎస్.తిరుపతిరావు తెలిపారు. మైలవరం మండలం వెల్వడం గ్రామంలో వైఎస్సార్ సీపీ ఆధ్వర్యంలో స్థానిక ఎమ్మెల్యే వసంత వెంకట కృష్ణప్రసాద్ ఆదేశాల మేరకు మా నమ్మకం నువ్వే జగనన్న, జగనన్నే మా భవిష్యత్తు కార్యక్రమం మంగళవారం జరిగింది. వైఎస్సార్ సీపీ వెల్వడం గ్రామ పార్టీ అధ్యక్షుడు నరసింహారెడ్డి అధ్వర్యంలో కన్వీనర్‌లు, గృహ సారథులు, సచివాలయ సిబ్బంది ఇంటింటికీ తిరిగారు. పోస్టర్‌లు, స్టిక్కర్‌లు ఇంటి యజమానుల అనుమతితో తలుపులకు అంటించారు. వైఎస్సార్ సీపీ మండల అధ్యక్షుడు వెంకట్రావు, వెల్వడం సొసైటీ అధ్యక్షుడు తోట వెంకట తిరుపతిరావు, మైలవరం ఉప సర్పంచ్ చామల సీతారామిరెడ్డి, గ్రామస్తులు పాల్గొన్నారు. మండలంలోని చంద్రాల గ్రామంలో వైఎస్సార్ సీపీ రైతు విభాగం ఎన్టీఆర్ జిల్లా అధ్యక్షుడు జొన్నలగడ్డ గంగాధరరావు ఇంటింటికీ తిరిగి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించారు. ఇంటి యజమానులు అనుమతితో స్టిక్కర్ ఇంటి తలుపులకు అంటించారు. వైఎస్సార్ సీపీ నాయకులు, ప్రజా ప్రతినిథులు, గృహ సారథులు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

చాట్రాయి: మండలంలోని అన్ని గ్రామాల్లో వైఎస్సార్ సీపీ నిర్వహిస్తున్న 'జగనన్నే మా భవిష్యత్' కార్యక్రమంలో జోరుగా సాగుతుంది. సచివాలయ కన్వీనర్లు, గృహ సారథులు ప్రతి ఇంటికి వెళ్లి టీడీపీ ప్రభుత్వానికి వైఎస్సార్ సీపీ ప్రభుత్వ పాలనకు ఉన్న తేడాను వివరిస్తున్నారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పాలనలో నూరు శాతం సంక్షేమ పథకాలు అందుతున్నాయని లబ్ధిదారుల నుంచి అన్యూహ్య స్పందన వస్తుంది. సోమవరం, ఆరుగొలనుపేట, బూరుగుగూడెం, కొత్తగూడెం జనార్ధనవరం, చాట్రాయి, చిన్నంపేట గ్రామాల్లో 'జగనన్నే మా భవిష్యత్తు' కార్యక్రమం నిర్వహించారు. ఆయా కార్యక్రమాల్లో సర్పంచ్ ఉప్పాల శోభన్‌బాబు, పుచ్చకాయల అప్పిరెడ్డి, చల్లగుళ్ల వెంకటేశ్వరావు, మండల పరిషత్ ఉపాధ్యక్షుడు చల్లగుళ్ల జగన్‌మోహనరావు, పామర్తి ఝాన్సీ, దామెర ఉషా తదితరులు పాల్గొన్నారు.

రెడ్డిగూడెం: జగనన్నే మా భవిష్యత్తు, మా నమ్మకం నువ్వే జగనన్న కార్యక్రమాన్ని రెడ్డిగూడెం మండలం ముచ్చనపల్లిలో మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా వైఎస్సార్ సీపీ నాయకులు, జెడ్పీటీసీ సభ్యులు పాలంకి విజయభాస్కరరెడ్డి ప్రతి ఇంటికి వెళ్లి జగనన్న ప్రభుత్వంలో జరిగిన మంచిని గురించి వివరించారు. నాయకులు మద్దిరెడ్డి జమలారెడ్డి, సర్పంచ్ దేవళ్ల జమలయ్య, శ్రీరామపురం సర్పంచ్ అట్లూరి శ్రీనివాస్‌గౌడ్, ఎంపీటీసీ సభ్యులు గద్దల మారయ్య, గ్రామ సచివాలయ కన్వీనర్ తమ్మాక తిరుపతిరావు, వనమా ఉషారాణి, వైఎస్సార్ సీపీ నాయకులు, ప్రజా ప్రతినిధులు,వలంటీర్స్, గృహ సారథులు పాల్గొన్నారు.

గంపలగూడెం: మండలంలో వైఎస్సార్ సీపీ శ్రేణులు మంగళవారం 'జగనన్నే మా భవిష్యత్తు' కొనసాగించారు. పలు సచివాలయాల పరిధిలో నిర్వహించిన కార్యక్రమంలో సచివాలయ కన్వీనర్లు, గృహ సారథులు, వైఎస్సార్ సీపీ ప్రజా ప్రతినిధులు నాయకులు, అభిమానులు ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు వివరించారు. ప్రభుత్వ పరిపాలనపై ప్రజాభిప్రాయాలను సేకరించారు. ఆయా సచివాలయాల్లో పార్టీ మండల అధ్యక్షుడు చావా వెంకటేశ్వరరావు, జిల్లా కమిటీ సభ్యులు గోగులమూడి చెన్నకేశవరెడ్డి, చెరుకు నర్సారెడ్డి, ఆలపాటి ఉమా, బొల్లా కరుణాకరరావు తదితరులు పాల్గొన్నారు.

ఇబ్రహీంపట్నం: 'జగనన్నే మా భవిష్యత్తు' కార్యక్రమం మండలంలో గ్రామాలు, కొండపల్లి మున్సిపాలిటీలో విజయవంతంగా మంగళవారం కొనసాగింది. గృహ సారథులు, సచివాలయ కన్వీనర్లు ప్రతి ఇంటికెళ్లి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ కార్యక్రమాలను వివరించారు. మూలపాడులో జెడ్పీ వైస్ ఛైర్మన్ గరికపాటి శ్రీదేవి, దాములూరులో ఎంపీపీ పాలడుగు జోత్స్న పాల్గొని గత టీడీపీ ప్రభుత్వానికి, ప్రస్తుత ప్రభుత్వానికి గల వ్యత్యాసం వివరించారు. ప్రభుత్వానికి మద్దతు ఇస్తున్నట్లు 82960 82960 నంబర్‌కు మిస్డ్‌కాల్స్ చేయించారు. మానమ్మకం నువ్వే జగన్ స్టిక్కర్లు, ఫోన్‌లకు, డోర్‌లకు అంటించారు. గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు, గృహసారథులు, కన్వీనర్లు పాల్గొన్నారు.

జి.కొండూరు: 'జగనన్నే మా భవిష్యత్తు'కార్యక్రమాన్ని జి.కొండూరులో మంగళవారం సాయంత్రం ప్రారంభించారు. ఎంపీపీ వేములకొండ లక్ష్మీతిరుపతమ్మ, వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ నెల్లూరు లీలాశ్రీనివాసరావు, సచివాలయాల మండల కన్వీనర్ కాజా బ్రహ్మయ్య, పీఏసీఎస్ ఛైర్మన్ వేములకొండ రాంబాబుతో, సర్పంచ్ మండల అరుణతో పాటు పలువురు నాయకులు 3వ వార్డులో అభిప్రాయాలను సేకరించారు. ఎంపీటీసీ సభ్యులు కందుల యేసురాజు, వార్డు మెంబరు పి. మల్లేశ్వరరావు, కోఆప్షన్ సభ్యుడు షేక్ హుస్సేన్, గ్రామ పార్టీ కన్వీనర్ వేములకొండ విష్ణు,ఇతర నాయకులు పాల్గొన్నారు.



జెడ్పీటీసీ పాలంకి విజయభాస్కరరెడ్డి, నాయకులు



వెల్వడం గ్రామంలో పాల్గొన్న జెడ్పీటీసీ, నాయకులు



మూలపాడులో రశీదు అందిస్తున్న జెడ్పీ వైస్ ఛైర్మన్ గరికపాటి శ్రీదేవి, తదితరులు

పేదల సంక్షేమానికి ప్రభుత్వం కృషి

- ఎమ్మెల్యే వసంత వెంకట కృష్ణప్రసాద్
- మైలవరంలో సచివాలయం-5లో గడప గడపకు మన ప్రభుత్వం



మైలవరంలో సంక్షేమ పథకాలు వివరిస్తున్న ఎమ్మెల్యే వసంత వెంకట కృష్ణప్రసాద్

మైలవరం: పేదల సంక్షేమమే వైఎస్సార్ ప్రభుత్వ ధ్యేయం అని మైలవరం ఎమ్మెల్యే వసంత వెంకట కృష్ణప్రసాద్ తెలిపారు. మైలవరంలోని గ్రామ సచివాలయం 5 ఏరియాలో వైఎస్సార్ సీపీ ఆధ్వర్యంలో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం మంగళవారం 62వ రోజు కొనసాగింది. ఎమ్మెల్యే వసంత వెంకట కృష్ణప్రసాద్ ముఖ్యమంత్రి జగన్ ప్రభుత్వం అందజేస్తున్న సంక్షేమ పథకాల లబ్ధిని పేదలకు, రైతులకు వివరించారు. ఈ సందర్భంగా ప్రజల సమస్యలు విని, వారికి సమాధానం చెబుతూ సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవాల్సిందిగా అధికారులకు సూచించారు. ప్రతి లబ్ధిదారుడికి ప్రభుత్వం ద్వారా అందిన వివిధ పథకాల వివరాలతో కూడిన బుక్‌లెట్లను ప్రతి ఇంటికీ అందజేశారు. పేదల సంక్షేమానికి కృషి చేస్తున్న సీఎం జగన్‌కు రాబోయే ఎన్నికల్లో అండగా నిలవాలని కోరారు. ముఖ్యమంత్రి జగన్‌కు మా ఆశీస్సులు అంటూ ప్రతి గడపలో ప్రజలు కార్యక్రమానికి స్వాగతం పలుకుతున్నారు. కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

రేపు మండల పరిషత్ సర్వసభ్య సమావేశం

నూజివీడు: స్థానిక మండల ప్రజాపరిషత్ సర్వసభ్య సమావేశాన్ని గురువారం నిర్వహిస్తున్నట్లు ఎంపీడీఓ ఎంపీఎస్ సుందరి మంగళవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఎంపీపీ ఆరేపల్లి శిరీష అధ్యక్షతన మండల పరిషత్ కార్యాలయంలో ఉదయం 11 గంటలకు సమావేశం నిర్వహిస్తామన్నారు. ఎంపీటీసీ, జెడ్పీటీసీ సభ్యులు, సంబంధిత అధికారులు హాజరుకావాలని కోరారు.

చలివేంద్రం ప్రారంభం

తోటమూల(గంపలగూడెం): ప్రయాణికుల దాహార్తిని తీర్చేందుకై స్వచ్ఛంద సేవా సంస్థల ఆధ్వర్యంలో చలివేంద్రం ఏర్పాటు చేయడం అభినందనీయమని ఎస్‌ఐ వి.సతీష్ తెలిపారు. మండలంలోని తోటమూల వై జంక్షన్‌లోఉమర్ అలిషా రూరల్ డెవలప్మెంట్ ట్రస్ట్ ఆధ్వర్యంలో చలివేంద్రాన్ని ఎస్‌ఐ మంగళవారం ప్రారంభించారు. ట్రస్టు సభ్యులు చెన్నుపాటి నరసింహారావు, చెన్నుపాటి శేషగిరిరావు, ఎంపీటీసీ సభ్యులు దంతాల బుచ్చిరామయ్యలు పాల్గొన్నారు.

ఉద్యోగాలకు ఎంపిక

జూపూడి(ఇబ్రహీంపట్నం): నిమ్రా ఫార్మసీ కళాశాలలో ఏపీ సోర్స్ ఇండియా సంస్థ మంగళవారం క్యాంపస్ సెలక్షన్స్ నిర్వహించారు. డీ ఫార్మసీ, బీ ఫార్మసీ 4వ ఏడాది చదివే 67 మందికి ఇంటర్వ్యూలో 10 మంది ఎంపికైనట్లు అకడమిక్‌డైరెక్టర్ తమ్మినేని నారాయణమూర్తి తెలిపారు. హెచ్‌ఆర్ మేనేజర్ ఆనంద్‌కుమార్,ప్రిన్సిపాల్‌జ నార్ధన్‌అభినందించారు.

సాక్షి దినపత్రికలో ప్రకటనల కోసం మీ ప్రాంతంలో మా ప్రతినిధులు అందుబాటులో ఉన్నారు.
వివాహ, జన్మదిన, పదవీ విరమణ శుభాకాంక్షలు
వ్యాపార, ఉద్యోగ, బహిరంగ ప్రకటనలు
శ్రద్ధాంజలి, నిర్యాణము, వర్ధంతి మొదలగు
అన్ని రకాల ప్రకటనలు ఇవ్వదలిచిన వారు సంప్రదించండి.
తిరువూరు డివిజన్
99510 20399 (తిరువూరు),
99122 20544 (నూజివీడు)
90102 23734 (మైలవరం)
Office mail : sakshiads@gmail.com